


## ప్రస్తుత పట్టణాలను విస్మరిస్తున్న ప్రభుత్వం

3లో...


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 38
సంచిక : 39
పేజీలు : 3

ఆదివారం, సెప్టెంబర్ 28, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ






# నైపుణ్యంతో మంచి ఉపాధి అవకాశాలు

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**టి మీడియా,సెప్టెంబర్ 27,ఖమ్మం బ్యూరో**: మనకు మంచి నైపుణ్యం ఉంటే ఉపాధి అవకాశాలు ఎక్కువగా లభిస్తాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏటిసి కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వర్చువల్ గా ప్రారంభించిన కార్యక్రమంలో ఖమ్మం ఐటిఐ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఏటిసి ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మంచి శుభవార్త చెప్పారని, వచ్చే సంవత్సరం నుంచి ఏటిసి లలో చేరిన ప్రతి విద్యార్థికి నెలకు 2 వేల రూపాయలు స్టైపెండ్ అందించడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి. కేంద్రం ద్వారా అందించే నైపుణ్య కోర్సులు, అందుబాటులో ఉన్న పరికరాలు ప్రపంచ స్థాయి పోటి పడేలా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఐటిఐ –ఏటిసి కోర్సుల పట్ల ఏవైనా అపోహలు ఉంటే తొలగించాలని, భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఏ.టి.సి. కోర్సులను పక్కాగా నేర్చుకొని మన నైపుణ్యాలను పెంచుకుంటే నెలకు రెండు నుంచి మూడు లక్షల రూపాయల వరకు కూడా భవిష్యత్తులో సంపాదించే అవకాశం లభిస్తుందని, మంచి స్కిల్ ఉన్న వర్కర్ల కోసం పరిశ్రమలు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు.మనకు ఉన్న స్కిల్ ఆధారంగానే భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. మన దేశంలో ఉత్పత్తి రంగం రోజు రోజుకు అభివృద్ధి చెందుతుందని, నైపుణ్యం కలిగిన వర్కర్ల డిమాండ్ ఎల్లప్పుడూ ఉ ం ట ు ం ద ని అన్నారు.రాబోయే10సంవత్సరాలలో దేశంలో చాలా వరకు ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే అందుబాటులో ఉంటాయని, అటువంటి వాహనాల మెకానిక్స్ పై నైపుణ్య శిక్షణ ఒక కోర్సు ద్వారా అందిస్తున్నామని అన్నారు. మనం డిగ్నిటీ ఆఫ్ లేబర్ ను గౌరవించాలని, నైపుణ్యం ఉపయోగించి చేసే ఏ పని తక్కువ కాదని అన్నారు. ప్రస్తుతం చైనా నుంచి ప్రపంచానికి ఎక్కువగా ఉత్పత్తి పరికరాలు ఎగుమతి అవుతున్నాయని, మన దగ్గర కూడా ఉత్పత్తి రంగంలో నైపుణ్య శిక్షణ పెరిగితే డిమాండ్ లభించే మంచి ఆదాయం లభిస్తుందని అన్నారు. నైపుణ్య కోర్సులు ముగిసిన తరువాత ఉపాధిలో చేరే సమయంలో ఎప్పుడు మొదట జీతం గురించి ఆలోచించ వద్దని, ఒక కంపెనీలో చేరి మన నైపుణ్యాలను ప్రదర్శించి బాగా పనిచేస్తే దశల వారీగా మన ఎదుగుదల ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మంచి కెరియర్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఎప్పుడు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. మన ఇంటి దగ్గరే పని దొరకాలని అనుకుంటే జీవితంలో ఎటువంటి ఎదుగుదల ఉండదని అన్నారు. ఇంటర్ తర్వాత బిట్స్ పిలాని కాలేజ్ లో సీటు వచ్చినప్పుడు ఎందుకు దూరం పోవాలని ఆలోచిస్తే నేడు కలెక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు. మనం చేసిన నైపుణ్య కోర్సులకు అనుసంధానంగా మరింత పరిజ్ఞానం పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. విజ్ఞానం ఎక్కడి నుంచి దొరికిన తెలుసుకోవాలని, కళాశాలలో చెప్పిన దానికి అదనంగా మన వంతు ప్రయత్నంగా విజ్ఞానం పొందేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్, కార్మిక సహాయ కమీషనర్ కృష్ణవేణి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు, శిక్షకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఏటీసీని ప్రారంభించిన ఎమ్మెల్యే

**టి మీడియా, సెప్టెంబర్ 27, పినపాక ప్రతినిధి:**
మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ ఐటిఐ ప్రాంగణంలో నిర్మించిన ఏ టి సి ( అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ) నూతన భవనాన్ని, ఎక్యుప్ మెంట్స్ లను శనివారం పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పినపాక నియోజకవర్గం లో ప్రభుత్వ ఐటీఐలకు అనుబంధంగా ఏటీసీల ను మంజూరు చేసి పనులు పూర్తి చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్ (టీటీఎల్)తో కలిసి తొలి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ)ను రాష్ట్రంలో నెలకొల్పారు.ప్రవేశాలు పొంది కోర్సులు పూర్తి చేసుకున్న వారికి ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుం దన్నారు. దీనికి కేవలం పదవ తరగతి విద్యార్హత ఉంటే చాలని,నిష్ణాతులతో బోధన టాటా టెక్నాలజీ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. వీటిలో చేరిన విద్యార్థులకు ఆ సంస్థ సిబ్బందే ట్రైనింగ్ అందిస్తారని,ఇప్పటికే ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు, ల్యాబ్?లను నెలకొల్పారన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన ఉంటుందని, ఏటీసీల్లో చేరిన వారికి ఉద్యోగం, స్వయం ఉపాధి పొందేలా శిక్షణ ఇస్తారని తెలిపారు. యువతకు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. సంవత్సరం లేదా రెండు సంవత్సరాల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చేందుకు ఇప్పటికే 19 ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపించాయని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి రాజు , డి టి రామారావు , లేబర్ ఆఫీసర్ రాజు , టీజీఐఐసి ఏ ఈ శివకుమార్ , ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు , మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎస్‌బిఐటిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**టి మీడియా,సెప్టెంబర్ 27,ఖమ్మం:**
తెలంగాణాసాంప్రదాయానికి చిహ్నం బతుకమ్మ పండుగ అని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తెలంగాణా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేలా ఊరు వాడలలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తామని, చిన్న పెద్ద తేడా లేకుండా రాష్ట్ర పండుగలా జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ విభాగాల వారిగా సాంప్రదాయ వస్త్రాదారణ పోటీలు, బతుకమ్మలను పేర్చే పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.తెలంగాణా పూల పండుగగా పిలుచుకొనే బతుకమ్మ పండుగను విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం ఆనందదాయకంగా ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. తొమ్మిది రోజులపాటు వివిధ పేర్లతో నిర్వహించే ఈ వేడుకలకు వివిధ ప్రాంతాలలో వివిధ కథలతో ముడిపడి ఉందని, చరిత్ర ఏదైనా వేడుకలను నిర్వహించడంలో

మిగతా 3లో






## చేపల మృతి.. మత్స్యకారుల ఆవేదన

**టీ మీడియా సెప్టెంబర్ 27 కామేపల్లి:**కామేపల్లి మండలంలోని పింజరమడుగు చిన్న చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు విష ప్రయోగం చేయడంతో చేపలు పెద్ద సంఖ్యలో చనిపోతున్నాయి. ఈ ఘటనతో చెరువుపై ఆధారపడి జీవిస్తున్న 46 కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ నుంచి లక్షల రూపాయలు వెచ్చించి చేప పిల్లలను కొనుగోలు చేశామని, ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వారు వాపోయారు. చేపలకు విష ప్రయోగం చేసిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఖమ్మం-మహబూబాబాద్ జిల్లాలకు రాకపోకలు బంద్

**టీ మీడియా సెప్టెంబర్ 27 కామేపల్లి:**
కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కామేపల్లి మండలం బండిపాడు స్టేజి సమీపంలోని పొన్నెకల్లు బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఖమ్మం(%ఐ%)లోని కొత్తలింగాల, మహబూబాబాద్ (%ఐ%)లోని డోర్నకల్లు కలిపే ప్రధాన రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రయాణికులు మళ్లింపు మార్గంలో ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ప్రమాదాలు జరగకుండా వాగు వద్ద అధికారులు, పంచాయతీ సిబ్బంది తగు చర్యలు తీసుకుంటున్నారు.



## గరిడేపల్లి రైల్వే అండర్ బ్రిడ్జిలోకి వరద నీరు

**, టీ మీడియా సెప్టెంబర్ 27 కామేపల్లి:**
కామేపల్లి మండలం గరిడేపల్లి రైల్వే గేట్ వద్ద అండర్ బ్రిడ్జిలోకి భారీగా వర్షపు నీరు వచ్చి చేరింది. విరామం లేకుండా కురిసిన భారీ వర్షంతో భారీగా వరద నీరు రావడంతో శనివారం ఉదయం నుంచి ఆ మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. మళ్లింపు మార్గంలో ప్రయాణాలు కొనసాగుతున్నాయి. అండర్ బ్రిడ్జిలోకి వరద చేరడంతో ఇటు గరిడేపల్లి వాసులు అటు రైతులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

## దుర్గామాత మండపం వద్ద అన్నదానం

**టి మీడియా, సెప్టెంబర్ 27, పినపాక ప్రతినిధి:**శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా అశ్వాపురం మండలంలోని మొండికుంట గ్రామంలోని రాజీవ్ స్ట్రీట్ లో ప్రతిష్టించిన దుర్గాదేవి మండపం వద్ద శనివారం రాజీవ్ స్ట్రీట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ మణిధర్, సిఐ అశోక్ రెడ్డి, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరై అమ్మవారి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించి,అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సృష్టికి మూలమైన అమ్మవారిని పూజించడం వలన సకల శుభాలు కలుగుతాయని, విజయానికి ప్రతీకగా ఈ దసరా ఉత్సవాలు నిర్వహించుకుంటామని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు మరింగంటి రాఘవాచార్యులు, గ్రామంలోని భక్తులు, గ్రామ పెద్దలు, మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## బతుకమ్మ వేడుకలకు లోటుపాట్లు లేకుండా చూడాలి

**జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్**

**టి మీడియా, సెప్టెంబర్ 27, పినపాక ప్రతినిధి:**సద్దుల బతుకమ్మ నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన సంబందిత అధికారులతో కలిసి పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో ఈనెల 29న సద్దుల బతుకమ్మ ఉత్సవాలు, అక్టోబర్ 2వ తేదీన దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించబడునున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు సింగరేణియులు వారి కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో రావటం ఆనవాయితీగా కొనసాగుతుందని, వారికి ఎలాంటి అసౌకర్యం కలుగ గకుండా చూడాలని, మంచి నీటి సౌకర్య%శీ% ఏర్పాటు చెయ్యడం గ్రౌండ్ మొదలు బతుకమ్మ నిమజ్జనం చేసే నీటి కొలను వరకు సరియైన రహదారి, సరిపడా లైటింగ్ ఏర్పాట్లు చెయ్యడంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్త పడటంతో పాటు,అధిక సంఖ్యలో విచ్చేసే మహిళల రక్షణ నిమిత్తం సరిపడ సెక్యూరిటిని ఏర్పాట్లు చేయాలన్నారు.ఈ వేడుకలు ఆసాంతం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం బి. శ్రీనివాస చారి , ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్ , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ , ఐఎన్‌టియూసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు ,ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్ , డిజిఎం(సివిల్) జి. శివ ప్రసాద్ , సీనియర్ పర్సనల్ అధికారి వి రామేశ్వర రావు , డివై.ఎస్ఈ(ఈ%డ%ఎం) శోభన్ బాబు , డివై.ఎస్ఈ(సివిల్) డివిఎస్ఎన్ ప్రవీణ్ , ఎంటి( సివిల్) రాంచరణ్ , సివిల్ సుపర్వైజర్ ఎ. సత్యనారాయణ , ఫిట్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





### ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో

## మహా అన్నదానం

**టి మీడియా, సెప్టెంబర్ 27, ఖమ్మం :**ఖమ్మం నగరం 39వ డివిజన్ లోని మేదరి బజార్ లో సంభాద్రి కాళిక దేవి నవరాత్రుల ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో 3వ వార్షికోత్సవ భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద రైల్వే జిఆర్పి సీఐ అంజలి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైల్వే జిఆర్పి సీఐ అంజలి మాట్లాడుతూ 39వ డివిజన్ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో అందరూ బాగుండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ క్రమంలో శనివారం మహా అన్నదాన కార్యక్రమం రైల్వే జిఆర్పి సీఐ అంజలి తో స్థానిక కార్పొరేటర్ మడూరి ప్రసాద్ కలిసి నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇంచార్జ్ మడూరి సైదారావు, కమిటీ సభ్యులు చందా సతీష్- సునిత (లక్ష్మి రక్షిత్), కోన శ్రీనివాస్ రావు.సరోజిని,సాయి మణి – బిందు (అహల),ముద్దమూరి సతీష్ – సంధ్య (అజయ్ – సత్య నికిత), మడూరి హారిక, రచ్చ రామారావు, చందా ఆనందరావు,కె.భద్రమ్మ, అంకోలు,రాధకృష్ణ,కనికరపు వెంకట సుబ్రహ్మణ్యం విజయలక్ష్మి – అనిల్, మరి కొంతమంది కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..




## పొంగి ప్రవహిస్తున్న వాగులు

**టి మీడియా, సెప్టెంబర్ 27,పినపాక ప్రతినిధి:**అశ్వాపురం మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గొందిగూడెం – ఎలకలగూడెం మధ్య ఇసుక వాగు పొంగి ప్రవహిస్తుండటంతో శనివారం ఉదయం సిఐ అశోక్ రెడ్డి ఇసుక వాగును సందర్శించి, ప్రజలు రైతులు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ,భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. ప్రమాద కారణాల దృష్ట్యా చేపల వేటకు వెళ్ళవద్దని, చెరువులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నందున వాటిని చూడటానికి వెళ్లరాదని తెలిపారు.



## ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సంక్షేమ పథకాలు

**శాసనసభ్యులు కోరం కనకయ్య**

**టి మీడియా, సెప్టెంబర్ 27 ,కామేపల్లి :** బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్ర ఖజానాను ఖాళీ చేశారని రాష్ట్ర సంపదను దోసుకొని తిన్నారని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆరోపించారు. శనివారం కామేపల్లి రైతు వేదికలో జరిగిన కళ్యాణ లక్ష్మి , సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని కులాలు, వర్గాలకు సంక్షేమ పథకాలు అందజేస్తామని వెల్లడించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. తమ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని పేర్కొన్నారు. గత పాలకులు ప్రజలకు మాయమాటలు చెప్పి భూతల స్వర్గం చూపించారని కనీసం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్ర వైఫల్యం చెందారని విమర్శించారు. అనంతరం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలకు ముచ్చర్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ ను ఆయన ప్రారంభించారు. తహసిల్దార్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్ లు పుచ్చకాయల వీరభద్రం, గుజ్జర్లపూడి రాంబాబు, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావ్ సింగ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నర్సిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ గోపిరెడ్డి, దేవండ్ల రామకృష్ణ, బొడ్డు లక్ష్మీ నారాయణ,చల్లా మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం

**మాజీ జెడ్పిటిసి , ఎంపీపీ లక్ష్మీ దేవేంద్రం**



**టి మీడియా, సెప్టెంబర్ 27, ముదిగొండ** :స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం జీవో 09 విడుదల చేసింది..బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ముదిగొండ మండల మాజీ జెడ్పిటిసి %డ% ఎంపీపీ లక్ష్మి దేవేంద్రం హర్షం వ్యక్తం చేశారు. లితెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు అలాగే రాష్ట్రంలో అమలులో ఉన్న పంచాయతీరాజ్ చట్టం-2018ను సవరించి, ఆర్డినెన్స్‌ను తేవడం ద్వారా ఈ రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాలు హర్షిస్తున్నాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లతో స్థానికసంస్థల ఎన్నికలకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని అభిప్రాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో బీసీలకు పదవులు దక్కుతాయని వారు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మద్దతు ధరలు నిర్ణయించాలి : -బొంతు రాంబాబు

**టీ మీడియా సెప్టెంబర్ 27 కామేపల్లి:**స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధరలు నిర్ణయించాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం కామేపల్లి మండల కేంద్రంలోని బిక్షమారెడ్డి భవన్లో రాయల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం నాలుగో మండల మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డి. కృష్ణ, వి. నాగభూషణం, బి. శ్రీను తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



## కారేపల్లి లో భగత్ సింగ్ జయంతి

**టీ మీడియా, సెప్టెంబర్ 27, సింగరేణి (కారేపల్లి) :** యువత చైతన్యంతోనే దేశాభివృద్ధి సాధించగలుగుతుందని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్ అన్నారు. శనివారం కారేపల్లి లోని భాగం రామ నర్సయ్య భవన్ లో భగత్ సింగ్ జయంతిని నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదెర్ల వినయ్ కుమార్ మాట్లాడుతూ విద్యావంతులైన యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక జీవితంపై విరక్తితో మాదకద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారని, అరాచక శక్తులు యువతను పావులుగా వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సామ్రాజ్యవాద విషయ సంస్కృతితో సమాజానికి, కుటుంబాలకు సేవ చేయవలసిన యువత పరిస్థితి దిగజారి పోయిందన్నారు. యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా ప్రభుత్వాలు యువ శక్తి ని దేశ అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేశారు. యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ తో డీవైఎఫ్ఐ యువతను చైతన్యపరిచి పోరాటాలకు సంసిద్ధం చేస్తుందన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో మిట్టగనుపుల సాంబ, దబ్బడం పవన్, గజ్జల సంపత్, అదేర్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కారంకు సీపీఐ(ఎం) పాదయాత్ర

**టీ మీడియా, సెప్టెంబర్ 27,సింగరేణి(కారేపల్లి):** ప్రజా సమస్యల వెలికితీత, పరిష్కారంపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆదివారం పాదయాత్ర నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె నరేంద్ర తెలిపారు. శనివారం కారేపల్లి విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని వాటి పరిష్కారంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందని విమర్శించారు. ఏళ్ల తరబడి మాణిక్యారం మోట్లగూడెం మధ్య ఆరు కిలోమీటర్ల రహదారి అసంపూర్తిగా మిగిలిందని ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లోపంతో ఆ రోడ్డు పూర్తి కావడం లేదన్నారు. రహదారి కంకర తేలి ఆ మార్గం గుండా రాకపోకలకు ఇబ్బంది కలుగుతున్నాయని తెలిపారు. మండలంలో పోడు సమస్య కు పరిష్కారం చూపటం లేదని, పోడులో పంటలను ఫారెస్ట్ అధికారులు నిర్దాక్షణంగా ధ్వంసం చేయడం భయభ్రాంతులకు గురి చేయడం చేస్తున్నారన్నారు. చింతలపాడు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలో నిత్యం నీరు నిలిచి ఉండి రైతులు పంట పొలాలకు వెళ్ళడానికి ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజల సమీకరించి పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జా రామారావు, కరపటి సీతారాములు, కల్తి రామచంద్రు, వడ్డూరి వీరబాబు, పోతర్ల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్‌బిఐటిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

శాస్త్రీయ కోణం కూడా లేకపోలేదని కళాశాల జాయింట్ సెక్రటరీ గుండాల కవిత తెలిపారు.భావితరాలు తమ తెలంగాణా సాంప్రదాయ మూలాలు మరిచిపోకుండా ఇటువంటి వేడుకలు దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. టెక్నాలజీల వెంట పరిగెత్తె ఈ రోజులలో ఇటువంటి పండుగలు సాంప్రదాయాన్ని, విలువలను గుర్తు చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకలలో విద్యార్థులు సాంప్రదాయ నృత్యాలతో హోరెత్తించారు. తదనంతరం మహిళా అధ్యాపకులను బహుమతులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, మహిళా అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు

## 200 కిలోల గంజాయి దహనం

**టి మీడియా,సెప్టెంబర్ 27,ఖమ్మం బ్యూరో:**
వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో శనివారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 200 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ లా అండ్ అర్డర్ పర్యవేక్షణలో తల్లాడ పోలీస్ స్టేషన్ పరిధిలో గల గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ లిమిటెడ్‌లో నిర్వీర్యం చేశారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలన



**పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్**

**టీ మీడియా సెప్టెంబర్ 27 కామేపల్లి:**జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల నిర్మూలనకు కృషి చేద్దామని ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ పిలుపునిచ్చారు.శనివారం కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధకు సమాజ్ 152వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధకు సమాజ్ అనే సంస్థను ఏర్పాటు చేసి అంటరానితనం పోవాలని దేశంలో కుల నిర్మూలన జరగాలని పోరాడాడు అని అన్నారు. మన దేశం ఎంతో అభివృద్ధి అయినది అని అనుకున్నా నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని అన్నారు. కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు ముఖ్యంగా బీజేపీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. కులాలను, మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని,దీనివలన నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని విమర్శించారు. కనుక ప్రజలు జ్యోతిరావు పూలేని స్ఫూర్తిగా తీసుకొని కుల నిర్మూలనకు మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ప్రపంచం లోని మిగతా దేశాల్లో బానిస వ్యవస్థ ఏర్పడినపుడు, బానిసలు ఎటువంటి పరిస్థితులలో కూడ స్వాతంత్రులుగా గాని యజమానులుగా కానీ కావడానికివీలు లేదనే శాశ్వత నిషేదాలు లేవుఅని అన్నారు కాబట్టి వర్ణాల మధ్య కానీ కులాల మధ్య కానీ ఉన్న తేడాలు బద్దలు కాలేదు అలాంటి గొప్ప విప్లవాత్మక మార్పు వర్గ ప్రతిపాదికగా జరిగే వర్గ పోరాటాల ద్వారానే జరుగుతుందని ఈ దృక్పథంతో మనం కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమాలను ఆ గొప్ప విప్లవ లక్ష్యంతో విజయవంతంగా మనమందరం శక్తిమేరకు కొనసాగించాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు చల్లా రాజు,వడ్డే వెంకటేశ్వర్లు చల్లా ప్రమీల వడ్డే మాధవి లత సుశీల శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రస్తుత పట్టణాలను విస్మరిస్తున్న ప్రభుత్వం

**సిపిఐ (ఎం)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**

**టి మీడియా,సెప్టెంబర్ 27,ఖమ్మం బ్యూరో:**
ప్రస్తుత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలను నిర్మించడం వల్ల పేద ప్రజలకు ఏమి ఉపయోగమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఖమ్మం నగర పరిది లోని త్రీ టౌన్ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని,త్రీ టౌన్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ సిపిఐ (ఎం) ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక బోస్ సెంటర్ నుండి కాల్వ ఒడ్డు సెంటర్ వరకు నిర్వహించిన పాదయాత్ర ను ఆయన జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆయన 31వ డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి అధ్యక్షతన జరిగిన సభలో పోతునేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలు చేస్తూ మేము తెలంగాణ రాష్ట్రాన్ని బాగా అభివృద్ధి చేస్తామని భారతదేశంలో ఉన్న రాష్ట్రాలతో మా పోటీ కాదు ప్రపంచంలో ఉన్న ముఖ్యమైన నగరాలతో మేము పోటీ పడతామని చెప్పి పాత నగరాలను విస్మరించి ఫ్యూచర్ సిటీలు నిర్మిస్తామని ఎంతో గొప్పలు చెప్తున్నారని ఆరోపించారు. ఒకపక్క పాత నగరాలు ప్రజా సమస్యల నిలయంగా మారుతున్నాయని పాత నగరాలు పట్టించుకోకుండా ఫ్యూచర్ సిటీ నిర్మించడం వల్ల ఉపయోగం ఏమిటని ఆయన ఈప్రభుత్వాన్ని ప్రశ్నించారు.పేద ప్రజలు ఎక్కువగా నివసించేది పాత నగరాలలో నని ,పాత నగరాలను విస్మరించడం అంటే పేద ప్రజలను అభివృద్ధి నుంచి దూరం చేయడమేనని అన్నారు.వారి సమస్యలను గాలికి వదిలేయడమే అని ప్రభుత్వాన్ని విమర్శించారు .తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమైన జిల్లాల్లో ఖమ్మం జిల్లా ఒకటి అని,అలాంటి ఖమ్మం జిల్లా నడిబొట్టున ఉండి వ్యాపార,రాజకీయా ల నిర్వహణకి ముఖ్యమైన కేంద్రంగా ఉన్న త్రీ టౌన్ ప్రాంతం సమస్యల వలయంలో చిక్కుకొని విలవిలలాడుతుందని దుయ్యబ్టారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందటంఅంటే ఖమ్మం నగర కేంద్రం అభివృద్ధి చెందినట్లు అని తెలిపారు. ఎంతోమంది రాజకీయ నాయకులు ఖమ్మం నియోజకవర్గం నుంచి గెలిచి మంత్రులైన ఖమ్మం త్రీ టౌన్ ని పూర్తి స్థాయిలో ఎక్కడ అభివృద్ధి చేయలేదని ధ్వజమెత్తారు.ఖమ్మం త్రీ టౌన్ ప్రాంతం అంటే పేద ప్రజలు నివసించే ప్రాంతమని, అలాంటి ప్రాంతంలో పేదలు ఉంటారు కాబట్టి మనం పట్టించుకోవాల్సిన అవసరం లేదని భ్రమల్లో నేటి పాలకులు ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్రీ టౌన్ ప్రాంతం అభివృద్ధి కి నిధులు కేటాయించి నగర అభివృద్ధి కి పాటు పడాలని డిమాండ్ చేశారు. లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో దశాల వారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు మాట్లాడుతూ ఖమ్మం త్రీ టౌన్ లో ఇప్పటివరకు మినీ స్టేడియం, ప్రభుత్వ హాస్పిటల్ లేవని విమర్శించారు. అభివృద్ధికి ఆమడ దూరంలో త్రీ టౌన్ ప్రాంతం ఉన్నదని ఇలాంటి త్రీ టౌన్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల పలు ప్రాంతాల్లో ని రోడ్లు కంకర తేలి భయంకరం గా తయారయ్యాయి అన్నారు. అదేవిధంగా డ్రైనేజీ వ్యవస్థ కంపు కొడుతోందని ఆరోపించారు.రోడ్లు , డ్రైన్లు అభివృద్ధి కావాలి అంటే త్రీ టౌన్ కి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం ) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ,పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ నందిపాటి మనోహర్ ,మెరుగు సత్యనారాయణ, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు ,డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజినేపల్లి శ్రీనివాస్ రావు, పత్తిపాక నాగ సులోచన, బండారు యకయ్య, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు, త్రీ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు వీరబాబు, యర్రా రంజిత్ ఎస్కె ఇమామ్ ,శీలం వీరబాబు , ఎస్ కే సైదులు ,యర్రా మల్లికార్జున్, త్రీ టౌన్ కమిటీ సభ్యులు పోతురాజు జార్జి, ఎస్ కే బాబు గబ్బేటి పుల్లయ్య ,ఎర్ర నగేష్ సారంగి పాపారావు ,రంగు, హనుమంతచారి ,ఎస్కే.ఖాసీం, ఎస్కే .అమీనా, మీనాల మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు..



## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**టి మీడియా,సెప్టెంబర్ 27,ఖమ్మం బ్యూరో:**
జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నీట మునిగిన రోడ్లను దాటే ప్రయత్నం చేయవద్దని, యువకులు రిల్, సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. శనివారం కూడా ఇదే పరిస్థితులు ఉండే అవకాశం ఉందని వాతావరణం శాఖ హెచ్చరికల నేపథ్యంలో పిల్లలు ఇంట్లో నుంచి బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100కు, స్థానిక పోలీసులకు, పోలీస్ కంట్రోల్ సెల్ నెంబర్ 8712659111, కలెక్టర్ ఆఫీస్ టోల్ ఫ్రీ నెంబర్ 1077, సెల్ నెంబరు 9063211298 సమాచారం ఆందిచాలని సూచించారు. ఇప్పటికే చెరువులు, వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్ పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. చెరువులు, కుంటల వద్ద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చెప్టలపై బారికేడ్లను ఏర్పాటు చేసి ప్రమాదాల భారిన పడకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని, పోలీస్ అధికారులకు సూచించామని తెలిపారు. కామేపల్లి మండలం పొన్నెకల్ వద్ద బుగ్గవాగు ఉదృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో పొన్నెకల్, కొత్తలింగాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని, రఘునాథ పాలెం మండలం. రాత్రి నుంచి కురుస్తున్న వర్షాలకి పాపటపల్లి నుండి విఆర్ బంజర మధ్యలో ఉన్న బుగ్గవాగులో బ్రిడ్జిపై నుండి మూడు అడుగుల మేర వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు నిలిపి వేశారని, అదేవిదంగా కారేపల్లి మండలం కమలాపురం నుండి కొత్తలింగాల వెళ్లే రోడ్ పై నుండి బుగ్గవాగు మూడు అడుగుల అదేవిధంగా తోడితలగూడెం నుండి చీమలపాడు వెళ్లే మార్గంలోని వంతెన పై నుండి రెండు అడుగుల మేర నీరు ప్రవహిస్తుందని, ఈ నేపథ్యంలో తాత్కాలికంగా వాహనాల రాకపోకలు నిలిపివేశారని తెలిపారు.

## సీఎంఆర్‌ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**టి మీడియా,సెప్టెంబర్ 27,ఖమ్మం బ్యూరో:**
తిరుమలాయపాలెం మండలానికి చెందిన లబ్దిదారుల కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో శనివారం పంపిణీ చేశారు. మొత్తం 80 మంది లబ్ధిదారులకు రూ.25.33 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ధ్యేయం అన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు సీఎంఆర్‌ఎఫ్ ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తోందని పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి చొరవతో గత ప్రభుత్వం కంటే త్వరగా లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు వస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివ రామకృష్ణ ఉన్నారు.